# అణురేణు పరిపూర్ణుడైన శ్రీవల్లభుని

అన్నమాచార్య

అణురేణు పరిపూర్ణుడైన శ్రీవల్లభుని ।
బ్రణుతించువారువో బ్రాహ్మలు ॥

హరినామములనే సంధ్యాదివిధు లోనరించు
పరిపూర్ణమతులువో బ్రాహ్మలు ।
హరిమంత్ర వేదపారాయణులు హరిభక్తి
పరులైన వారువో బ్రాహ్మలు ॥ 1 ॥

ఏవిచూచినను హరి యిన్నిటా గలడనుచు
భావించువారువో బ్రాహ్మలు ।
దేవకీనందనుడే దేవుడని మతిదేలియు
పావనులు వారువో బ్రాహ్మలు ॥ 2 ॥

ఆదినారాయణుని ననయంబు దమయాత్మ
బాదుకోలిపనవారు బ్రాహ్మలు ।
వేదరక్షకుడైన వేంకటగిరీశ్వరుని
పాదసేవకులువో బ్రాహ్మలు ॥ 3 ॥